Center for Chemical Process Safety
www.aiche.org/ccps

Process Safety Beacon
http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx
**Messages for Manufacturing Personnel**

This issue sponsored by
ioMosaic
www.iomosaic.com

# ప్రమాద రసాయనిక చర్యలు – ఇంటి వద్ద సంభవించేవి

జూన్ – 2016




కొన్ని రకాల గృహములకు శుభ్రపరిచే క్లీనర్స్‌ను కలపడం ప్రమాదం అని మీకు తెలుసునా? చాలా క్లీనింగ్ ఉత్పత్తులలో నీటి రూపంలో అమ్మోనియా ఉంటుంది. ఇంకొక, తరచుగా గృహాలలో వాడే రసాయనం బ్లీచింగ్ – ఇది సోడియం హైపోక్లోరైట్ ద్రావణం. బ్లీచింగ్‌తో బట్టలు ఉతికేటప్పుడు మరియు ఇంటిని శుభ్రపరిచేటప్పుడు వాడతాము. ఈ రెండు రసాయనాలను కలిపితే రసాయనిక చర్య జరిగి క్లోరామైన్స్ అనే విష వాయువు జనిస్తుంది. ఈ విషవాయువును పీల్చడం అత్యంత ప్రమాదకరము. ఈ రెండు రసాయనాలను కలపడం వల్ల జరిగే ప్రమాదాలు మరియు మరణించిన సందర్భాలు అనేక రిపోర్టులలో మనం చూడవచ్చు. ఇంకను కొన్ని ఇంటి వద్ద వాడే రసాయనాల ద్వారా ప్రమాదాలను ఇంటర్నెట్ ద్వారా తెలుసుకోండి.

వచ్చే నెల బికాన్ రసాయనిక చర్యల మాట్రిక్స్ గురించి సవివరంగా చర్చిద్దాము. ఈ విషయం చాలా సంస్థల వాళ్ళకు తమ సంస్థలో ప్రచారం ద్వారా అనేక ప్రమాదాలను నివారించడానికి ఉపయోగిస్తుంది.

## మీరు ఏమి చెయ్యాలి ?

- బికాన్ గురించి మీ కుటుంబ సభ్యులతోటి, స్నేహితులతోటి పాలుపంచుకోండి.
- మీ ఉత్పత్తి విధానములో భద్రతపై జ్ఞానాన్ని మీ ఇంటికి కూడా తీసుకెళ్ళండి. మీరు మీ ప్లాంటులో ప్రమాదకర రసాయనాలతోటి, ప్రమాదకర ఉత్పత్తి విధానాన్ని పాటిస్తుంటారు కాబట్టి, మీ ఇంటిలో ఉన్న వారి కన్నా మీకు ఎక్కువ అనుభవం జ్ఞానం కలిగి ఉంటారు. మీ కుటుంబ సభ్యులను, స్నేహితులకు భద్రతా నియమాలను ముఖ్యంగా ప్రమాదకర రసాయనాలతో పనిచేయునప్పుడు తప్పనిసరిగా పాటించాలని తెలియజేయండి. తద్వారా మీరు కొన్ని జీవితాలను కాపాడవచ్చు
- ఉదా:– మీ ఇంట ఉన్న ఉత్పత్తులపై గల లేబుల్స్‌ను చదవండి. ఆ ఉత్పత్తి వాడకంలో జాగ్రత్తలను మరియు నిలువ ఉంచే విధానము తెలుసుకోండి.
- వ్యక్తిగత రక్షణ కవచాలను ఉత్పత్తికి అనుగుణంగా వాడవలసిన వాటిని తప్పనిసరిగా ధరించండి.
- ప్రమాదకర రసాయనాలతో ఇంటివద్ద పనిచేస్తున్నట్లతే, ఆ ప్రదేశంలో గాలి వెలుతురు ఉండేలాగా చూసుకోండి. ఒకవేళ జ్వలవశీల వాయువులు వెలువడిన అవి బయటకుపోయే విధంగా చూసుకోండి.
- తెలియకుండా ఏ విధమైన రెండు రసాయనాలను కలపకండి. వాటి రసాయనిక చర్యలు తెలుసుకొన్న తరువాత మాత్రమే కలపవలెను. మీ స్నేహితులకు / మీ కుటుంబ సభ్యులకు మీరు మంచి ఉదాహరణగా నిలవండి. మీ ఇంటివద్ద ప్రమాదకర రసాయనాలను వినియోగిస్తున్నా – అవి ప్లాంటులో వలే ప్రమాదాలు కల్గించకలవు. కనుక తగు జాగ్రత్తలు తీసుకోండి. మీ ప్రక్కన ఎవ్వరైనా ప్రమాదకర రసాయనాలను భద్రతారహితంగా వినియోగిస్తుంటే వారికి వాటి వాడకంలో ఎదురయ్యే ప్రమాదాలను వివరించి వారికి సహకరించండి.

***మీ భద్రతా పరిజ్ఞానాన్ని ఇంటిలో వారికి కూడా తెలియజేయండి***

©AIChE 2016. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for any commercial purpose without express written consent of AIChE is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.